క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఈఈ మునిచంద్ర తెలిపారు. ఈ మేరకు నగరంలోని దొడ్డిపల్లె, గుడిపాల మండలంలోని పానాటూరు, పాపసముద్రం, 197 రామాపురం, పూతలపట్టు, పాలసముద్రం మండలాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు మార్పును గమనించాల్సిందిగా కోరారు.

సచివాలయాల్లో సమయపాలన తప్పనిసరి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి

గంగాధర నెల్లూరు: సచివాలయ సిబ్బంది విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని గంగాధర నెల్లూరు ఇన్‌చార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలిజవేడు, పాపిరెడ్డి పల్లె నెల్లే పల్లె పంచాయతీ సచివాలయాలను శుక్రవారం సందర్శించారు. సచివాలయ సిబ్బందికి సమయపాలనతోపాటు రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని సిబ్బందిని కోరారు. సచివాలయానికి వచ్చిన ఫిర్యాదులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి


సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపడుతున్న ఎంపీపీ హేమలతారెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మహా సముద్రం హేమలతారెడ్డి అన్నారు. మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, ఎంపీడీవో నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గుడ్యాణంపల్లి పంచాయతీలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి పనులు చేపడుతోందన్నారు. పండ్ల తోటల పెంపకం, పంట సంజీవిని గుంటల నిర్మాణం వంటి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దొరస్వామియాదవ్, ఏపీవో గుణశేఖర్, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం మండలంలో


సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎంపీడీఓ మోహన్‌మురళి

శ్రీరంగరాజపురం : మండలంలోని గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు శుక్రవారం ఎంపీడీఓ మోహన్‌మురళి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో మౌళిక వసతుల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినట్లు వివరించారు. ఎస్.ఆర్.పురం, గోపాయ్యగుంట, వడ్డీఇండ్లు గ్రామల్లో సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు.

ఏజీపీగా జగదీష్



నగరి: నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా లాయర్ జగదీష్ నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి వి.సునీత నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. గౌరవ వేతనంగా నెలకు రూ.10,000 ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయ న నియామకంపై అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

22న జాబ్‌మేళా

కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పనా కార్యాలయం, డీఆర్‌డీఏ సంయుక్తంగా నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ గణేష్ అన్నారు. ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నిర్వహించే జాబ్ మేళాలో బిగ్–సీ (జీతం రూ.12వేలు నుంచి రూ.18 వేల వరకు), జస్ట్‌డైల్ లిమిటెడ్(జీతం రూ.23 వేలు), ఆలట్రస్ట్ టెక్నాలజీ (జీతం రూ.14 వేలు నుంచి 15 వేల వరకు) ఉంటుందని జాబ్ మేళాకు వచ్చే పెద్ద పెద్ద కంపెనీలు అందించే అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మరిన్ని వివరాలకు 81425 09017ను సంప్రదించాలని సూచించారు.

జ్వరాల విజృంభణ

నగరి నియోజకవర్గంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. మరోవైపు పారిశుధ్యం పడకేయడంతో దోమల మోత పెరిగింది. ఫలితంగా జ్వరాల బారిన పడి ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది.

నింద్రలో డెంగీ కేసు వచ్చిన ప్రాంతంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం



- దోమల మోతతో ప్రబలుతున్న వ్యాధులు
- గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం
- ఆలపాకంలో డెంగీ కేసు
- ఉలిక్కిపడిన అధికార యంత్రాంగం

నగరి: వర్షాల మూలాన పారిశుధ్యం సమస్యలు పలుచోట్ల తాండవిస్తున్నాయి. జ్వరాలతో ఆస్పత్రులకు వచ్చే వారి బాధితుల సంఖ్య పెరుగుతోంది. రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు మరింత ఇబ్బంది పడుతున్నాయి. కుటుంబ పోషణకు ఆధారమైన వారు జ్వరాల బారిన పడడంతో కూలీ పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల తాగునీరు సైతం కలుషితమవుతోంది. వర్షాలకు పల్లపు ప్రాంతాలు. రోడ్లపై వర్షపు నీరు నిరు నిలిచి పారిశుధ్యం సమస్యలు తలెత్తున్నాయి. పరిస్థితి ఇలా ఉంటున్నా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

నింద్రలో డెంగీ కేసు

నింద్ర మండలం ఆలపాకంలో 22 ఏళ్ల యువతి డెంగీ బారిన పడింది. కొన్నిరోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఆ యువతిని గురువారం రాత్రి నగరి ఏరియా ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి రెఫర్ చేయడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అధిక జ్వరాల కేసులు నమోదవుతున్నాయి. సీజనల్ జ్వరాలు ప్రబలుతున్నాయి. డెంగీ కేసు నమోదు అవడంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఆలపాకంలో శుక్రవారం హుటాహుటిన వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. డెంగీ బాధిత మహిళ ఉన్న పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం ఎలా ఉందో ఆరా తీశారు. స్థానికులతో సబ్‌యూనిట్ అధికారి శివమణి మాట్లాడారు. పుత్తూరు మండలం పీహెచ్‌సీలో గురువారం 90 మంది, శుక్రవారం 100 మంది ఔట్ పేషెంట్లు వచ్చారు. గొల్లపల్లె పీహెచ్‌సీలో ఫీవర్ సర్వే క్యాంపు నిర్వహించారు. నగరి ఏరియా ఆస్పత్రిలో గత వారం రోజుల్లో 195 జ్వరం కేసులు నమోదయ్యాయి. వీరిలో 48 మందికి జ్వరం తీవ్రంగా ఉండటంతో ఆస్పత్రిలోనే అడ్మిట్ చేసి ట్రీట్‌మెంట్ ఇచ్చారు. నగరి పుత్తూరు ఏరియా ఆస్పత్రులతో పాటు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 48 వెల్‌నెస్ సెంటర్లు, 4 అర్బన్ హెల్త్ సెంటర్లకు పలువురు జ్వర పీడితులు క్యూ కడుతున్నారు.

విష జ్వరాల కట్టడికి ప్రణాళికేదీ?

విష జ్వరాల కట్టడికి పంచాయతీ అధికారులు, మున్సిపల్ శానిటేషన్, వైద్య సిబ్బంది దృష్టి సారించాల్సి ఉంది. డ్రైడే పాటించేలా వార్డుల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు జ్వరపీడితులు, అనుమానితుల నుంచి రక్తనమూనాలు సేకరించాలి. మురుగు కాలువల్లో మురుగు నిల్వకుండా చూడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్‌కు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.




గొల్లపల్లె పీహెచ్‌సీ వద్ద ఫీవర్ సర్వే చేస్తున్న వైద్యులు, సత్రవాడ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో రోగులు, పరమేశ్వర మంగళం పీహెచ్‌సీలో పేషెంట్లు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం


ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌క్రిష్ణ

పాలసముద్రం : ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి మోహన్ క్రిష్ణ తెలిపారు. ఆయన శుక్రవారం పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఇటీవల వరుసగా కురిసిన వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధుల ముప్పు ఉందని చెప్పారు. గ్రామాల్లోని నివాస పరిసరాల్లో వర్షపు నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో దగ్గు, జలుబు వంటివి వస్తే అత్యవసర మందులు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో సూపరవైజర్ సుశీల, మురళి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆరుగురికి దృష్టి లోపం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కార్వేటినగరం: విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి, ఆరుగురికి దృష్టిలోపం ఉందని గుర్తించినట్లు కంటి వైద్యురాలు సుమలత తెలిపారు. డీఎం పురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం కేశవులు మాట్లాడుతూ పచ్చని ఆకు కూరలు, తాజా కూరగాయలు, పండ్లు వంటి ఆహారాన్ని విరివిగా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం 130 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో ఆరుగురికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వాల్మీకి రచనలు అనుసరణీయం


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద

వెదురుకుప్పం: సంస్కృతంలో రామాయణాన్ని లిఖించిన వాల్మీకి రచనలు అనుసరణీయమని కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద అన్నారు. మండలంలోని చవటగుంటలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వాల్మీకి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ వెంకటేష్, తెలుగు భాష అధ్యాపకుడు భీమమోహన్‌రావు పాల్గొన్నారు.

నట్టల నివారణకు కృషి చేయండి


గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్న డాక్టర్ శ్రీవిద్య

శ్రీరంగరాజపురం : జీవాల్లో తలెత్తే నట్టల రోగాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పశు వైద్యాధికారి శ్రీవిద్య తెలిపారు. ఆమె మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలు వంటి జీవాల్లో సోకే నట్టల వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఈ నిట్టల నివారణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఇందులో పశువులకు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

డ్రంకన్ కేసులో 23 మందికి జరిమానా

నగరి : బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారికి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి నగరి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శుక్రవారం జరిమానా విధించినట్లు సీఐ మహేశ్వర్ తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించిన కేసులో 17 మందికి రూ.1000 చొప్పున రూ.17,000, తాగి వాహనం నడిపిన కేసులో ఆరుగురికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారని తెలిపారు.

అభ్యసన వైకల్యంపై అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు, గంగాధర నెల్లూరు హైస్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి

నింద్ర: అభ్యసన వైకల్యంపై శుక్రవారం నింద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓలు మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు 21 రకాలని, వారిలో ఒక రకం డిస్లెక్సియా సమస్యతో బాధపడుతున్న వారని చెప్పారు. ఈ సమస్యతో బాధపడుతున్న పిల్లల్లో శారీరక ఎదుగుదల బాగానే ఉన్నప్పటికీ వారు భాషను అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, అలాగే వారు రాస్తున్న విధానం అర్థం కాని రాతలా ఉంటుందన్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన వైద్యసాయం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు వసుమతి, శ్రీధర్‌రాజు, టీచర్లు శివయ్య, సహిత ఉపాధ్యాయు లు రాజేష్, వేంకటేశులు, వాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్దిష్ట వైకల్యాలపై అవగాహన అవసరం

గంగాధర నెల్లూరు: నిర్దిష్ట వైకల్యంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు టీచర్లకు అవగాహన అవసరమని ఎంఈఓలు అంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి తెలిపారు. గంగాధరనెల్లూరు హైస్కూల్లో నిర్దిష్ట వైకల్యంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న అభ్యసన సమస్యలను ప్రాథమిక స్థాయిలో గుర్తించి, సరైన శిక్షణ ఇవ్వడం వలన వారిలో అభివృద్ధిని సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో పీహెచ్వో శ్రీనివాసులు, హెచ్.ఎంలు హేమలత, రెడ్డెమ్మ, సహిత విద్య టీచర్లు వరదారెడ్డి, పుష్పావతి, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: ప్రత్యేక శిక్షణ ద్వారా అభ్యసన లోపాలను గుర్తించి సరిదిద్దవచ్చని ఎంఈఓ మహేశ్వరరావు అన్నారు. మండలంలోని పచ్చికాపల్లం భవిత కేంద్రం విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ మహేశ్వరరావు మాట్లాడుతూ వైకల్యం కలిగిన పిల్లల్లో అభ్యసనా లోపాలు ఐదు రకాలుగా ఉంటాయన్నారు. పిల్లల్లో ఉన్న లోపాలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎంఈఓ దామోదరం, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సిద్ధయ్య, భవిత కేంద్రం ఉపాధ్యాయులు శ్యామల, గుణ, రాజశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: అభ్యసన వైకల్యం ఉన్న విద్యార్థులపై ప్రత్యేక చొరవ అవసరమని ఎంఈవో మనోజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శుక్రవారం విద్యార్థులు ర్యాలీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ, అభ్యసనా వైకల్యం గల పిల్లలు చదవడం, రాయడంలో వెనుకబడి ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అర్థం చేసుకు ని వారి సమస్యల నుంచి బయటపడేందుకు తోడ్పాటును అందించాలన్నారు. హెచ్ఎం జి.కోటేశ్వరరావు, భవిత టీచర్లు ఎస్.సింధూజ, రేఖ, సీఆర్పీలు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : అభ్యసన వైకల్యం కలిగిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం మీనాక్షి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మీనాక్షి మాట్లాడుతూ సాధారణంగా చదవగలిగిన దాని కన్నా తక్కువగా చదివేలా చేసేది ఈ వ్యాధి అని చెప్పారు. టీచర్ జమున, ఐఈఆర్‌టీలు బాలాజి, విమరాజు పాల్గొన్నారు.




వెదురుకుప్పం: ర్యాలీ చేస్తున్న భవిత కేంద్రం విద్యార్థులు, కార్వేటినగరంలో..., పాలసముద్రం : విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఐఈఆర్‌టీ టీచర్లు

పార్టీ శ్రేణులకు అండగా ఉంటా


సుబ్రమణ్యంరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి రోజా

మాజీ మంత్రి ఆర్కే రోజా

పుత్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తాను అన్ని వేళలా అండగా ఉంటానని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు. శుక్రవారం వడమాలపేట మండల పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డిని ఆమె పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొంది, విశ్రాంతి తీసుకొంటున్న సుబ్రమణ్యం రెడ్డిని పత్తిపుత్తూరులోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. అలాగే పత్తిపుత్తూరు దళితవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ కార్యదర్శి కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన ఇంటికి వెళ్లిన రోజా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆమె మాట్లాడుతూ, ఆప్తులను కోల్పోయినా మనోధైర్యంతో ముందుకెళ్లాలని, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.


నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలు అందజేస్తున్న మాజీ మంత్రి రోజా

నవ వధూవరులకు ఆశీస్సులు

ఎస్వీపురం పంచాయతీ గంధపు దళితవాడకు చెందిన నవ వధూవరులు సిద్ధు, నిర్మలను రోజా ఆశీర్వదించారు. వారికి పట్టువస్త్రాలను అందజేసి నిండూ నూరేళ్లు జీవించాలని ఆశీస్సులు అందజేశారు. సిద్ధు పార్టీ నాయకుడు రవి కుమారుడు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పార్టీ నేత కుటుంబానికి భరోసా


నాగప్పరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి సోదరుడు

నగరి : మండలంలోని చిన్నతాంగెళ్ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగప్పరెడ్డి గురువారం రాత్రి హఠాన్మరణం చెందారు. శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లిన మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మునగాకుతో గర్భిణులకు ఆరోగ్యం


అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ వినీత శ్రీ

గంగాధరనెల్లూరు: మునగాకును గర్భిణులు, బాలింతలు ఆహారంగా తీసుకోవడం వల్ల వారు ఆరోగ్యవంతంగా ఉండగలరని సీడీపీఓ వినీతశ్రీ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ముసలయ్య గారి పల్లె అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు మునగాకు, కరివేపాకు రోజూ తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనురాధ, సంగీత, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అవసరం

కార్వేటినగరం: గర్భిణుల్లో రక్తహీనతను తగ్గించడానికి పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందని ఐసీడీఎస్ సీడీపీవో పద్మ సునంద తెలిపారు. ఆమె శుక్రవారం కొల్లాగుంట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. సీడీపీవో మాట్లాడుతూ సీ విటమిన్ పుష్కలంగా ఉన్న మునగాకు పొడి తీసుకోవడం వల్ల రక్త హీనతను తగ్గించుకోవచ్చని చెప్పారు. అనంతరం ఆకుకూరలతో పోషణ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ వైజర్లు శ్యామిని, ఇందిరా, భారతి, కార్యకర్త వళ్లెమ్మ పాల్గొన్నారు.



ఏర్పాటు చేసిన స్టాల్స్, అవగాహన కల్పిస్తున్న సీడీపీవో పద్మ సునంద

సావిత్రమ్మ కళాశాలలో పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

చిత్తూరు కలెక్టరేట్: హిందీ సాహిత్యానికి పేరు తెచ్చేలా హిందీ అధ్యాపకులు షమ్స్ అక్తర్ పుస్తకాన్ని రచించారని సావిత్రమ్మ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో హిందీ అధ్యాపకురాలు షమ్స్ అక్తర్ సంపాదకీయంలో రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రేమ్ చంద్రొత్తర్ కహానీ సాహిత్యమే 'సంప్రదాయకత కారన్ ఔర్ పరిణామ్' పుస్తకాన్ని తమ కళాశాల హిందీ అధ్యాపకురాలు రచించడం అభినందనీయమన్నారు. తెలుగు అధ్యాపకురాలు ఉషారాణి మాట్లాడుతూ, పుస్తకావిష్కరణ సభలు కళాశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో రచనాసక్తి పెరుగుతుందన్నారు. ఇంగ్లీష్ అధ్యాపకులు తిరుకుమరన్ మాట్లాడుతూ, ప్రపంచంలో హిందీ భాషా సాహిత్యాలు అన్నింటికన్నా మొదటి స్థానంలో ఉన్నాయన్నారు. హిందీ భాషకు తమ రచనతో తోడ్పడిన హిందీ అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరేంద్ర, సీనియర్ అధ్యాపకులు పురుషోత్తమనాయుడు, కళాశాల గ్రంథాలయాధికారి కుమారి పాల్గొన్నారు.

శుక్రవార ఉత్సవం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం రాత్రి శాస్త్రోక్తంగా శుక్రవార ఉత్సవం నిర్వహించారు. తొలుత అమ్మవారి ఉత్సవమూర్తికి ఆలయ అలంకార మండపంలో విశేష అభిషేకాలు చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారికి ఆలయ ప్రాకారంలో శుక్రవార ఉత్సవం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.